


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




మంగళవారం 27 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3

# సూర్యాపేట జిల్లా ఎస్పి కార్యాలయం లో రక్త దాన శిబిరం





భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాల జ్ఞాపకార్థం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఎస్పి వెంట డి.ఎస్పీ. పి .నరసింహ చారి, నాగారం సిఐ నాగేశ్వరరావు, సిఐ లు రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు ప్రవీణ్, జానయ్య, ఎస్ఐ లు సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పౌరులు పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ప్రజా సేవలో పోలీస్ ముందుంది అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు, జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన తల సేమియా, సికిల్ సెల్ సొసైటీ వారు వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తాన్ని సేకరించారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తిం చాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగా త్రులకు అత్య వసర సమయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరం నందు పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ వారు కలిసి 150 మందికి పైగా రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఏ.ఆర్.డి.ఎస్పి నరసింహా చారి, సిఐ లు రాజశేఖర్, నాగేశ్వ రరావు, వెంకటయ్య, రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు ప్రవీణ్ కుమార్, జాన య్య, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సంఘం సభ్యులు, స్థానిక పౌరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవకులు సోమ వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు





భానుపురి/సూర్యాపేట టౌన్

సమాజ సేవకులు, యువ వ్యాపారవేత్త, శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా సభ్యులు సోమ వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు సోమవారం సాయంత్రం వేళ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవా సమితి కార్యాలయంలో శ్రీ వాసవి సేవా సమితి సభ్యులతో పాటు మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రూట్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మిత్రులు శాలువాలు కప్పి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. సోమా వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా పేద ఆర్యవైశ్యుల సహాయార్థం శ్రీ వాసవి రక్షణ కవచం పథకం కొరకు 1200 రూపాయలు సమర్పించి తన సేవా గుణాన్ని వెల్లబుచ్చారు. శ్రీ వాసవి సేవా సమితి సభ్యులు వీరవెల్లి భాస్కర్ ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా శు భాకాంక్షలు తెలుపుతూ వారికి కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు తప్సీ గాంధీ శ్రీ వాసవి సేవా సమితి సహాయ కార్యదర్శి కర్నాటి కృష్ణ, సభ్యులు శ్రీరంగం రాము, తాళ్లపల్లి రామయ్య, చల్లా సత్యనారాయణ, యాదా కిరణ్ ,మిట్టపల్లి రమేష్, సోమా శ్రీశైలం,చిత్తలూరి శ్రీధర్, తేరటపల్లి సతీష్, తోట లక్ష్మీనారాయణ, సోమశివరామ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి



భానుపురి /సూర్యాపేట

నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని సాంస్కృతిక సేన కళాకారులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కళాకారులు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించి,సారధి కళాకా రులతో పాటు కళనే నమ్ముకుని జీవనం గడుపుతున్న సాంస్కృ తిక సేన జిల్లా కమిటీ సభ్యులకు ప్రభుత్వ కార్యక్రమాల్లో అవకాశం కల్పించాలని కోరారు.వినతి పత్రశీ అందజేసిన వారిలో టిపిసిసి సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఐఎన్టియుసి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కుమార్,సాంస్కృతిక సేన జిల్లా ప్రధాన కార్యదర్శి తడకముల పరశురాం,జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు కందుకూరి రవి,జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు సంపతి విష్ణు,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గట్టు సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము ఆంజనేయులు,మహిళా ఉపాధ్యక్షులు ఎర్ర రాధిక, రానింగు సరస్వతి, తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్య దర్శి పోతరాజు సురేష్, తిరుమలగిరి మండల అధ్యక్షులు వనగండ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నరసింహ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీసు అధికా రులు, సిబ్బంది కూడా వాల్మీకి మహర్షికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి జీవితం, ఆదర్శాలు, సమాజానికి ఆయన అందించిన విలువైన సందే శాలను స్మరించుకున్నారు. మహర్షి రచించిన రామా యణం భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ధర్మం, సత్యనిష్ఠకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి ఆశయా లను ఆదర్శంగా తీసుకొని సమాజంలో నైతిక విలువలను పెంపొందిం చుకోవాల ని సూచించారు.ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీ నరసింహ చారి, ఇన్‌స్పెక్టర్లు రామారావు, శివకుమార్, రాజశేఖర్, నాగేశ్వరరావు, వెంకటయ్య, ఆర్ఐలు ప్రవీణ్ కుమార్, జానయ్య, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

భానుపురి /సూర్యాపేట టౌన్



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని దేశానికి వెన్నెముకైన రైతాంగానికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 78 వేల వరి ధాన్యం వచ్చినా గాని వరి ధాన్యానికి మూడు వేలకు పైచిలుకు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో మద్దతు కల్పిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఐదు రూపాయల భోజనం ఏర్పాట్లు, రైతుల కల్పిస్తున్న మద్దతు ధర గురించి సోమవారం రైతులను అడిగి తెలుసుకుని మాట్లా డారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మార్కెట్ కి వచ్చిన రైతాంగానికి ఐదు రూపాయలకే అన్నదాతలకే అన్నం పెట్టేలా మాకు అవకాశం కల్పించిన దివంగత మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ పౌరసంఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లు సుమారు 800 మంది రైతులకు ఐదు రూపాయలకే భోజన సౌకర్యం కల్పిస్తున్నామని ,రైతులు సంతృప్తిగా రుచికరంగా ఉందని చెప్పారని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ సహకారంతో రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులకు మద్దతు ధర విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మద్దతు ధర కల్పించాలని మార్కెట్ సెక్రెటరీని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, మార్కెట్ కమిటీ సెక్రటరీ పసియోద్దీన్, సిబ్బంది ఖాసీం, ఐఎన్టియుసి సెక్రెటరీ గౌస్, రాపర్తి నాగరాజు, నర్సింగ్ కిరణ్, రావుల రమేష్, బూర సత్యనారాయణ, అనంతుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల స్మారకార్థం మంగళవారం సూర్యాపేటలో భారీ బైక్ ర్యాలీ

భానుపురి /సూర్యాపేట

పోలీసు అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీసు అమరవీరుల స్మారక బైక్ ర్యాలీని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ప్రజల రక్షణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల స్మారకార్థం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బైక్ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమై కోర్టు చౌరస్తా, పి.ఎస్.ఆర్. సెంటర్, రాఘవ ప్లాజా, శంకర్ విలాస్ సెంటర్ మీదుగా కొత్త బస్ స్టాండ్ వరకు కొనసాగుతుందని వివరించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జడ గంగయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



భానుపురి /మిర్యాలగూడ :

నియోజకవర్గం పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ జడ రాములు యాదవ్ తండ్రి కీ.శే. జడ గంగయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ గంగయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు... అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు





భానుపురి /సూర్యాపేట

వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా తనయుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లోని ఆయన నివాసంలో సోమవారం, నాయకులు, అభిమానులు, బంధువులు, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దిరెడ్డి రాజా వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వారిలాగా అందరికీ అందుబా టులో ఉంటూ భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొంది ప్రజాసేవలో నిమగ్నం కావాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటానని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయులకు, అభిమానులకు, నాయకులు,కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలోరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వెంకన్న, రాష్ట్ర కాంగ్రెస్ విభాగం ఓబీసీ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ వైద్యులు కౌన్సిలర్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు నేరెళ్ల మధు గౌడ్, షేక్ మీరా, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిపూడి వెంక టేశ్వర్లు, మనం వికాస వేదిక అధ్యక్షుడు, సుధా బ్యాంక్ ఎండి, పెద్దిరెడ్డి గణేష్, డ్రగ్గిస్ట్ కెమిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యామ ప్రభాకర్, అప్పం శ్రీనివాస్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, పెద్దిరెడ్డి రేయాన్ చక్రవర్తి, బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధన సమితి అఖిలపక్ష నాయకులు మండారి డేవిడ్ కుమార్, బూర వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శివకుమార్, మట్టిపల్లి సైదులు, రమణాచారి,సట్టు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్





ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లోఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని,.ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికం గానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతా యని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి, రెవిన్యూకి సంబందించి 53 దరఖాస్తులు, డిపిఓ 5, డి డబ్ల్యుఓ5, డిఇఓ 5, పి డి హౌజింగ్ 5, మిగిలిన 28 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 101 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డిఎంహెచ్వో వెంకటరమణ, సిపిఓ కిషన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు.

## విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా వీరవిల్లి భాస్కర్ కు సన్మానం



భానుపురి /సూర్యాపేట టౌన్

శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు, శ్రీ వాసవి రక్షణ కవచం సహాయకులు వీరవెల్లి భాస్కర్ విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంగా సోమవారం సాయంత్రం శ్రీ వాసవి సేవాసమితి కార్యాలయంలో ఘనంగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ సభ్యులు సోమ వెంకటేశ్వర్లు, మిట్టపల్లి రమేష్, తోట లక్ష్మీ నరసయ్య తదితరులు ఉన్నారు.

# జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన పల్లవికి సన్మానం

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారిణి మణిమద్దె పల్లవిని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సన్మానించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మహిళా సాధికారత కేంద్రం (డీహెచ్ఈడబ్ల్యూ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ పల్లవిని శాలువాతో సత్కరించి అభినందించారు. ‘బేటీ బచావో.. బేటీ పడావో’ లోగోతో కూడిన క్రీడా దుస్తులు, క్రికెట్ బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. పట్టుదల, అంకితభావంతో సాధన చేసి పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పల్లవి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ, ఫిజికల్ డైరెక్టర్ మీసాల కిరణ్, స్కూల్ అసిస్టెంట్ ప్రతాప్, పల్లవి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టిగా ఉందాం... ఆపదలో అండగా నిలుద్దాం

భానుపురి

కులస్తులంతా ఐక్యంగా ఉండి ఆపదలో ఉన్న కులస్తుడిని ఆర్థికంగా ఆదుకోవడం అభినందనీయమని ఖైరతాబాద్ పెరిక హాస్టల్ మాజీ అధ్యక్షులు, బి.ఆర్.ఎస్ సూర్యపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున అన్నారు. విజయదశమి రోజున విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో కుల బంధువు యర్రం శెట్టి ఉపేందర్ కు చెందిన సాయి కిరాణం పూర్తిగా దగ్ధం కావడంతో ఆయనను ఆర్థికంగా ఆదుకునేందుకు సూర్యాపేట పట్టణ పెరిక సంఘం ఆధ్వర్యంలో కులస్తుల నుంచి సేకరించిన రూ లక్ష 25 వేల రూపాయల చెక్కును సోమవారం బాధిత కుటుంబానికి అందజేసే మాట్లాడారు. పండుగ రోజున యర్రం శెట్టి ఉపేంధర్ కు చెందిన కిరాణా దుకాణం పూర్తిగా దగ్ధం కావడం దురదృష్టకర మన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు కులస్తులు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయ సహకారాలను అందించడం అభినందనీయం అన్నారు. కులస్తులంతా సమిష్టిగా ఉండి ఎవరికి ఆపద వచ్చినా ఇలాగే ముందుండి అండగా నిలవా లన్నారు. ఉపేందర్ కుటుంబం అనుకోకుండా వచ్చిన ఆపద నుంచి త్వరగా బయటపడాలని తిరిగి తమ దుకాణాన్ని పునరుద్ధరించుకునేందుకు ఈ సహాయం ఉపయోగపడుతుందన్నారు. ఆయన వెంట పట్టణ పెరిక సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణుధర్, గౌరవాధ్యక్షులు బంధు వీరయ్య, సహాధ్యక్షులు యర్రం శెట్టి రామలింగయ్య, ప్రధాన కార్యదర్శివి పోతురాజు నరసయ్య, అంకతి వెంకన్న, పిన్నని మల్లికార్జున్, యాగ్గడి శ్రీనివాస్, పోకల రాజయ్య, పత్తిపాక రాధాకృష్ణ, తోగరు రామయ్య, కొనకంచి శ్రీనివాస్, నరెడ్ల నాగేశ్వర్ రావు, మేకల నగేష్, వడ్డే రమేష్ తదితరులు ఉన్నారు.



## పటేల్ రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి

భానుపురి/హైదరాబాద్



హైదరాబాద్ కొండాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఉమ్మడి నల్గొండ-- ఖమ్మం-- వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, పట్టభద్రుల ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ , ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్



భానుపురి/కట్టంగూర్,

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 'చలో హైదరా బాద్' కార్యక్రమానికి వెళ్లకుండా కట్టంగూర్ మండ లంలో పలువురు ఉద్యమ నాయకులను పోలీసులు ఇళ్ల వద్దే ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి, నాటి ఉద్యమ సమయంలో కేసులు ఎదుర్కొంటూ జైలు జీవితం గడిపిన అనేక మంది నాయకులు నేడు ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా ఉద్యమ కారులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, నాటి స్వాతంత్ర్య సమరయోధుల తరహాలోనే తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమకా రులందరికీ ప్రభుత్వ ఉద్యోగ భద్రతతో పాటు అన్ని రకాల వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కారులను గుర్తించేందుకు కె.కే. కమిటీని నియమించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ వేముల వీరేశంకి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు, కమిటీ నివేదికను వేగవంతం చేసి ప్రత్యేక సంక్షేమ బోర్డు ద్వారా హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రెఫరెండం సర్పంచ్ గద్దపాటి దానయ్య, సీనియర్ నాయకులు గాదగోని వెంకన్న, పాదూరి శశి పాల్ రెడ్డి, కోమటి భాస్కర్, రేకల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ పేరుతో కాలయాపన చేయొద్దు

భానుపురి/సూర్యాపేట




తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల ను అమలు చేయాలనీ కోరుతూ సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ " "సీఎం ఇంటి ముట్టడి" కార్యక్రమం సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కో -ఆర్డినేటర్ అనంతుల మధు, రాష్ట్ర నాయకులు బాషపంగు సునీల్ లను చివ్వేంల ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో ముందస్తు అక్రమ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కో -ఆర్డినేటర్ అనంతుల మధు మాట్లాడుతూ క్రియాశీలకంగా ఉద్యమం లో పాల్గొన్నా ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమ కారుడుని గుర్తించి, పేదరికం ప్రామాణికంగా తీసుకోని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకో వాలని డిమాండ్ చేసారు. గత ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి అవుతున్న పట్టించుకోకపోవడంతో వివిధ పోరాట రూపాలలో ఉద్యమించిన తరవాత తాము 9 మంది ఉద్యమకారులము రాష్ట్ర హైకోర్టు లో పిల్ దాఖాలు చేశామని, జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మసానం ఫిబ్రవరి 23/2026న ఉద్యమకారులకు అనుకూల తీర్పు ఇచ్చారని,ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కోసం కేకే కమిటీ వేసి కాలయాపన చేయడం తప్పితే ఉద్యమకారులకు న్యాయం జరగడం లేదని,తొలి దశ ఉద్యమకారులు కనీస గుర్తింపు కూడా నోచుకోక పండుటకుల వలె నేల రాలుతున్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్య లతో మలి దశ ఉద్యమ కారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలకంగా పాల్గొన్నా ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడిని గుర్తించి, జీవించే హక్కు లో భాగంగా పేదరికం ప్రామాణికంగా ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.

# హైవేపై చైన్ స్నాచింగ్

-మహిళను అడ్డగించి మూడు తులాల బంగారు పుస్తెలతాడు అపహరణ..

-అడ్డుకున్న మహిళపై కట్టర్‌తో దాడి




భానుపురి/కట్టంగూర్,

కట్టంగూర్ మండల పరిధిలోని చెరువు అన్నారం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై చైన్ స్నాచర్లు బీభత్సం సృష్టించారు. బైక్‌పై వెళ్తున్న మహిళను అడ్డగించి, ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు ను కట్టర్‌తో కత్తిరించి అపహరించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళపై దాడి చేసి గాయపరిచి నల్గొండ వైపు పరారయ్యారు. వివరాల్లోకి వెళ్తే హిమబిందు అనే మహిళ తన కుమారుడితో కలిసి నకిరేకల్ నుంచి అయిటిపాముల వైపు సోమవారం సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో బైక్‌పై వెళ్తోంది. ఈ క్రమంలో ఎదురుగా ఒకే బైక్‌పై హెల్మెట్లు ధరించి వచ్చిన ముగ్గురు దుండగులు ఆమె బైక్‌ను ఢీకొట్టారు. దీంతో హిమబిందు తన కుమారుడితో సహా రోడ్డుపై పడిపోయింది. అనంతరం దుండగులు ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును కట్టర్ సహాయంతో కత్తిరించి అపహరించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో బాధితురాలు ధైర్యంగా వారిని ప్రతిఘటించి, ముగ్గురిలో ఒకరిని గట్టిగా పట్టుకుంది. దీంతో ఆగ్రహించిన దుండగులు ఆమె చేతులను విరిచి, కట్టర్‌తో గాయపరిచి బంగారు పుస్తెలతాడుతో నల్గొండ వైపు పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితురాలు హిమబిందు కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. చైన్ స్నాచర్లను త్వరలోనే పట్టుకుంటామని ఆయన వెల్లడించారు. జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘటనతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళల భద్రతపై పోలీసులు మరింత నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# టి.పి.ఎఫ్ ఆవిర్భావ సభ కరపత్రాల ఆవిష్కరణ

భానుపురి/కట్టంగూర్,



తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టి.పి.ఎఫ్.) ఆవిర్భావ కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలో నాయకులు ఆవిష్కరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగబోయే తెలంగాణ ప్రజా ఫ్రంట్ 17వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో టి.పి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి కావలి యాదయ్య, మండల అధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ ఆరున్నర దశాబ్దాల వీరోచిత పోరాటాలు, త్యాగాల ఫలితంగా భౌగోళిక తెలంగాణ ఏర్పడి 13 ఏళ్లు పూర్తి కావస్తున్నా, పాలకుల వైఫల్యాల వల్ల పరిస్థితి మళ్లీ మొదటికే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ స్వరాష్ట్రంలో ఇంకా కోస్తాంధ్ర పెట్టుబడిదారుల ఆధిపత్యమే నడుస్తోందని, ఆంధ్ర కేంద్రక రాజకీయ శక్తులు తెలంగాణను తమ ప్రయోజనాల కోసం వాడుకోవడానికి కేంద్ర, రాష్ట్ర పాలకులు ఉమ్మడిగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను, నిధులను ఇవ్వడంలో తీవ్ర వివక్ష చూపుతోందని, పన్నుల వాటాను కూడా న్యాయంగా అందించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ పునర్నిర్మాణం నాణ్య మైన విద్యా వ్యవస్థ పైనే ఆధారపడి ఉందని, ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్యనంది ంచడంతో పాటు విద్యారంగానికి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిని కేవలం హైదరాబాద్ నగరం చుట్టూనే కేంద్రీకరించకుండా జిల్లాలకు వికేంద్రీకరించాలని, జిల్లా కేంద్రాల్లో పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని సూచించారు. బయటి రాష్ట్రాల నుంచి విపరీతమైన వలసల వల్ల స్థానిక యువత ఉద్యోగాలు కోల్పోతున్నారని, వలసలను నియంత్రించి మన యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్య తెలంగాణ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమిం చాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఎఫ్. జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, గుండె బోయిన బాలకృష్ణ, రాసాల బాలస్వామి, ఆటో కార్మికులు,మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.